
www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
సోమవారం
21 ఏప్రిల్ 2025

విలేఖరులు కావలెను




కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003



# టెర్న్, రాజ్ గ్రూప్‌తో ఎంవోయూ

## రెండు సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందాలు

- జపాన్‌లో సీఎం బిజీబిజీ
- మరో రెండు రోజులు జపాన్ లోనే..

టోక్యో : తెలంగాణ యువతకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలను విస్తరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగేసింది. జపాన్‌లోని రెండు ప్రముఖ సంస్థలైన టెర్న్, రాజ్ గ్రూప్‌లతో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూలు కుదుర్చుకున్నది. తెలంగాణకు పెట్టుబడులే లక్ష్యంగా జపాన్‌లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అండ్ టీమ్ బిజీ బిజీగా గడుపుతున్నది. నాలుగు రోజులుగా జపాన్‌లోనే ఉన్నది. ఆదివారం తెలంగాణ బృందం.. కితాక్యూషూ నగరాన్ని సందర్శించింది. నగర మేయర్ కజుహిసా టకేచీని తెలంగాణ బృందం కలిసింది. ఈ సందర్భంగా అక్కడి సాంప్రదాయ

మిగతా 2లో





# అక్రమ నిర్మాణానికి అండ ఎవరు?

- మహాదేవపురంలో అనుమతి లేకుండా అక్రమ నిర్మాణం
- చర్యలు తీసుకోవడంలో అధికారుల నిర్లక్ష్యం!
- ముడుపులు అందాయా? ఖద్దరు నేత అండ ఉందా?
- సొంత లాభమే కొంత మేలు అంటున్న అధికారులు!

3లో



# హైకమాండ్, రేవంత్ మధ్య గ్యాప్

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

- ఈడీ కేసు నిరసనకు సీఎం దూరం
- వడగండ్లపై సమీక్ష ఏమాయే?
- 60 శాతం మందికి రుణమాఫీ కాలేదు

4లో




## జర్నలిస్టులు గౌరవం కాపాడుకోవాలి

### ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

**కలంజ్యోతి, నాగర్‌కర్నూల్ :** జర్నలిస్టులు క్రమశిక్షణతో ఉంటూ తగ్గిన గౌరవాన్ని కాపాడుకోవాలని ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. కొల్లాపూర్ మండలం సోమశిలలో జరిగే టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కౌన్సిల్ సమవేశానికి వెళ్తుండగా నాగర్‌కర్నూల్ జిల్లా సంఘం నాయకులు ఆహ్వానం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలో జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్లస్థలాలు, అక్రిడేషన్లు మంజూరుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. మారిన కాలానుగుణంగా జర్నలిస్టులు వృత్తిపరమైన శిక్షణలో మెళకువలతో పాటుగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై శిక్షణ ఇస్తామన్నారు. సమావేశంలో సంఘం జాతీయ నాయకులు దేవులపల్లి అమర్, జిల్లా నాయకులు విజయకుమార్, సుదర్శన్ రెడ్డి, మోహన్, వెంకటస్వామి పాల్గొన్నారు.




## సుధాలక్ష్మికి టీఎన్జీఓ సన్మానం

**కలంజ్యోతి, మంచిర్యాల :** ప్రభుత్వ బీసీ బాలికల కళాశాల వసతి గృహం మంచిర్యాలలో విధులు నిర్వహిస్తున్న సుధాలక్ష్మికి గ్రేడ్ 1 పదోన్నతి వచ్చిన సందర్భంగా టీఎన్జీవో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి మాట్లాడుతూ బీసీ, ఎస్సీ సంక్షేమ శాఖలో పదోన్నతుల విషయంలో నెలకొన్న వివిధ సమస్యలను పరిష్కరించే దిశగా కేంద్ర సంఘానికి నివేదిక ఇస్తానని తెలిపారు. కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మోసిన్ అహ్మద్, టీఎన్జీవో మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు గోపాల్, సంయుక్త కార్యదర్శి ఎర్రోళ్ల సునీత, కే శ్రీనివాస్, సరిత, రమేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## నిమ్స్ ఆరోగ్యశ్రీ సిబ్బందిపై కేసు నమోదు

**బాణసంచాను అక్రమంగా**
**నిల్వ చేశారంటూ అధికారులు ఫిర్యాదు**
**కేసు నమోదు చేసిన పంజాగుట్ట పోలీసులు**

**కలంజ్యోతి, హైదరాబాద్ :** ఈ నెల 19న నిమ్స్‌లో ఆస్పత్రిలో జరిగిన అగ్నిప్రమాదం విషయంలో ఆస్పత్రి ఆరోగ్య శ్రీ సిబ్బందిపై కేసు నమోదైంది. అందులో పని చేస్తున్న ఆరోగ్య శ్రీ సిబ్బంది బాణసంచాను అక్రమంగా నిల్వచేశారంటూ సోషల్ మీడియాలో వీడియోలు వైరల్ అయ్యాయి. దీనిపై ఫిర్యాదులు రావడంతో విచారణ చేపట్టిన పంజాగుట్ట పోలీసులు కేసులు నమోదు చేశారు. కాగా ఈ అగ్నిప్రమాదంపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల దర్యాప్తులో అనేక అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ క్రమంలో నిమ్స్‌కు సంబంధించిన వీడియోలు వైరల్ అవుతుండడం అనేక అనుమానాలకు తావిస్తున్నది.

# టెర్న్, రాజ్ గ్రూప్‌తో ఎంవోయూ



▸▸ మొదటిపేజీ తరువాయి

రీతిలో ఘన స్వాగతం పలికారు. ఒకప్పుడు జపాన్‌లో అత్యంత కాలుష్యంతో ఉన్న నగరమే ఈ కితాక్యూషూ. అక్కడి గాలి, నీరు, నేల విషపూరితంగా ఉండేవి. కానీ ఇప్పుడు ఈ నగరం పర్యావరణ పరిరక్షణలో ప్రపంచానికే ఉత్తమ ఉదాహరణగా నిలిచింది. ఆ నగరం అంతగా ఎలా అభివృద్ధి చెందింది. ఎలాంటి ప్రణాళికలు అమలు చేశారనే వివరాలను తెలంగాణ బృందం తెలుకున్నది. మురసాకి రివర్ మ్యూజియంతోపాటు ఎన్విరాన్‌మెంట్ మ్యూజియం, ఎకో టౌన్ సెంటర్‌నూ సందర్శించింది రేవంత్ టీమ్.

### రెండు సంస్థలతో కీలక ఒప్పందాలు

తెలంగాణ యువతకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలను విస్తరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగేసింది. జపాన్‌లోని రెండు ప్రముఖ సంస్థలైన టెర్న్, రాజ్ గ్రూప్‌లతో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూలు కుదుర్చుకున్నది. ఈ ఒప్పందాలతో హెల్త్ కేర్‌తోపాటు పలు రంగాల్లో జపాన్ సహకారం విస్తరించనున్నది. ఈ ఒప్పందాలతో ఆరోగ్యరంగంలో 200, ఇంజినీరింగ్‌లో 100, టూరిజంలో 100, నిర్మాణ రంగంలో 100 ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. మరిన్ని జపాన్, మల్టీనేషనల్ కంపెనీలు వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం అంచనా వేస్తోంది.

### భారీగా పెట్టుబడులు..

టోక్యోలోని సోనీ ప్రధాన కార్యాలయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం సందర్శించింది. అనుబంధ సంస్థ అయిన క్రంచిరోల్ టాప్ ఎగ్జిక్యూటివ్‌లతో రేవంత్ భేటీ అయ్యారు. యానిమేషన్, వీఎఫ్ఎక్స్, గేమింగ్ రంగాల్లో హైదరాబాద్‌ను హబ్‌గా అభివృద్ధి చేయాలని సీఎం ప్రతిపాదించారు. అలాగే, టోక్యోలోని జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. మెట్రో ఫేజ్ 2, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్, రీజనల్ రింగ్ రోడ్డు లాంటి మెగా ప్రాజెక్టులకు రూ.11693 కోట్ల విదేశీ ఋణం ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ నగరాన్ని టోక్యో తరహాలో అభివృద్ధి చేసేందుకు ఈ ప్రాజెక్టులు మైలురాయిగా నిలుస్తాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మరో రెండు రోజులు జపాన్‌లో పర్యటించనున్నది. తెలంగాణ బృందం. రూ. 50వేల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా జపాన్‌లో పర్యటిస్తున్నది.

# కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేసే కుట్ర

## సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం



**కలంజ్యోతి, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత గత ప్రభుత్వాలు చేసిన మంచి పనులు, పథకాలను మాజీ సీఎం కేసీఆర్ కొనసాగించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. కానీ పదేళ్ల తర్వాత అధికారంలో వచ్చిన రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని చెప్పడం అనాగరిక చర్య అన్నారు. అత్తాపూర్ డివిజన్ కు చెందిన పలువురు కాంగ్రెస్ నేతలు ఆదివారం తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ లో చేరారు. కేటీఆర్ వారికి కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు, కేసీఆర్ హయాంలో పదేళ్లలో ఒక్క ప్లాట్, వెంచర్, బిల్డింగ్ వద్దకు వెళ్లి దాదాగిరీ చేసే దమ్మున్నోడు లేదని చెప్పారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఎవరికి దోచుకున్నంత దోచుకుంటున్నారని ఆరోపించారు. పేదలను కొడుతున్న హైడ్రా మంత్రులు, కాంగ్రెస్ నేతల వద్దకు ఎందుకు పోవడం లేదని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వానికి అన్ని నెగిటివ్ పనులే తప్ప పాజిటివ్ పనులు లేవన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేసేందుకు డబ్బులు లేవని చెబుతున్న ప్రభుత్వం మూసీకి మాత్రం లక్షన్నర కోట్లా అని ప్రశ్నిచారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 500 రోజులు అయినా ఒక్క పథకం కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేకపోయిందని విమర్శించారు. ఎన్నికల్లో జరిగిన నష్టం బీఆర్ఎస్ పార్టీ కంటే తెలంగాణ సమాజానికే ఎక్కువ జరిగిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఎన్ని కథలు చెప్పినా ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రజలు వారి మాటలను నమ్మలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓఆర్ఆర్ లో కాంగ్రెస్ కు ఒక్క సీటు రాలేదని గోషామహల్ లో మన అభ్యర్థి ఆగమాగం చేయడంతోనే అక్కడ బీజేపీ గెలిచిందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలవడం తిరిగి కేసీఆర్ ను సీఎం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

కలంజ్యోతి 3
సోమవారం 21.04.2025 General News

# అక్రమ నిర్మాణానికి అండ ఎవరు?

## మహాదేవపురంలో అనుమతి లేకుండా అక్రమ నిర్మాణం

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్:** ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కినా పర్వాలేదు తమకు అందాల్సిన ముడుపులు అందితే చాలు అన్నట్టుగా ఉంది గాజుల రామారం సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరు! ఎలాంటి అనుమతి లేకుండా, సెట్ బ్యాక్ లు లేకుండా, నిబంధనలు పాటించకుండా బహుళ అంతస్థుల భవన నిర్మాణాలు చేపడుతున్నా చూసిచూడనట్టుగా వదిలేస్తున్నారు. ప్రధానంగా ఓ నిర్మాణదారుడు మహాదేవపురం ప్రధాన రహదారిలో ఆకాశ హర్మ్యాన్ని తలపించేలా జీ ప్లస్ 4 బిల్డింగ్ నిర్మిస్తూ తమకు ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు వర్తించవు అన్నట్టుగా నిరాటంకంగా నిర్మాణ పనులు కొనసాగిస్తున్నాడు.

**చుక్కల్లో చంద్రుడు సెక్షన్ అధికారి!**

జీహెచ్ఎంసీలో ప్రధాన విభాగమైన పట్టణ ప్రణాళిక విభాగంలో అధికారులు సొంతలాభం కొంత మేలు అన్నట్టుగా పని చేస్తున్నారు. గాజుల రామారం సర్కిల్ లో పనిచేస్తున్న సెక్షన్ అధికారి చుక్కల్లో చంద్రుడిలా ఎన్నడూ ఫిల్డ్ లో కనిపించడు. కార్యాలయంలో అందుబాటులో ఉండడని స్థానికులు చర్చించుకుంటున్నారు. విధులు మరచి దర్జాగా తన వ్యక్తిగత పనులను చక్కబెట్టుకుంటాడనే ప్రజా విమర్శను ఎదుర్కొంటున్నాడు. ప్రభుత్వ ఆదాయానికి ప్రధాన వనరు అయిన టౌన్ ప్లానింగ్ విభాగంలో ఇలాంటి అసమర్థ అధికారి ఉండడం ప్రభుత్వ ఆదాయానికి తీవ్ర నష్టని, ఇప్పటికైనా ఉన్నత అధికారులు పర్యవేక్షించి గాజులరామరం డివిజన్ మహాదేవపురం లో చేపడుతున్న అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# జోగు వెంకట్‌కు దళితరత్న

## సామాజిక ఉద్యమకారుడిని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం అవార్డు అందజేసిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** సామాజిక ఉద్యమాలలో సుధీర్ఘ కాలంగా క్రియాశీలకంగా పని చేస్తున్న ప్రజాకవి, గాయకుడు, దళిత ఉద్యమ నాయకుడు జోగు వెంకట్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి దళితరత్న అవార్డు అందుకున్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద చేతుల మీదుగా వెంకట్ దళితరత్న అవార్డు అందుకున్నారు. మాదిగ జర్నలిస్ట్ ఫోరం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కన్వీనర్ గా పనిచేస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రాంతంలో దళిత ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా తిరుమలగిరి మండలం తొండ గ్రామానికి చెందిన జోగు వెంకట్ 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ లో వివిధ దశల్లో పని చేస్తున్నారు. మాదిగ దండో రా ఆధ్వర్యంలో జరిగిన ప్రతి పోరాటంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా నమ్ముకున్న సామాజిక న్యాయ సిద్ధాంతం కోసం పని చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై జరిగిన ఉద్యమంలో కవిగాయకుడిగా ప్రజలను చైతన్యం చేశారు. ఉద్యమాల గడ్డ జగద్గిరిగుట్ట కేంద్రంగా దళిత బహుజన సామా జిక ఉద్యమాల్లో తన మాట, పాట ద్వారా దళిత ప్రజానీకాన్ని ప్రజా ఉద్యమాల్లో భాగస్వామ్యం అయ్యేలా కృషిచేశారు. ఈ సంద ర్భంగా జోగు వెంకట్ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం తాను ఇన్నాళ్లు చేసిన సామాజిక ఉద్యమా లకు, సమాజ సేవకు గుర్తింపు అని మంద కృష్ణమాదిగ పోరాట స్ఫూర్తిగా మున్ముందు పీడీత వర్గాల హక్కుల కోసం పోరాటం చేస్తానని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వివేకానందకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.






# అమెరికాలో 50501 ఉద్యమం

- ట్రంప్, మస్క్ లకు నిరసనల సెగ
- 50 నిరసనలు, 50 రాష్ట్రాలు, 1 ఉద్యమం
- వైట్ హౌస్ ను చుట్టుముట్టిన ఆందోళనకారులు

**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ , ఆయన ప్రాణ మిత్రులు ఎలన్ మస్క్ ను నిరసనలు సెగలు చుట్టుముట్టాయి. అమెరికా వ్యాప్తంగా 50 రాష్ట్రాల్లో ఒకే సమయంలో 1400 ప్రాంతాల్లో నిరసనలు, ఆందోళనలు కొనసాగాయి. నిరసనకారులు పెద్ద ఎత్తున పోస్టర్లు, బ్యానర్లు చేతబూని ట్రంప్ విధానాలను ఎండగట్టారు. మస్క్ కు చెందిన టెస్లా షోరూమ్ లు, కార్యాలయాల వద్ద నిరసనలకు దిగారు. ఉద్యోగుల తొలగింపులకు వ్యతిరేకంగా ఆందోళనకు దిగారు. నిరసనకారులు వైట్ హౌస్ ను సైతం చుట్టుముట్టారు. ట్రంప్ ప్రజలను అణచివేసే విధానాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ ఉద్యమానికి 50501 అని పేరు పెట్టారు. 50 అంటే నిరసనలు, 50 రాష్ట్రాలు 1 ఒక ఉద్యమం. ఏప్రిల్ 5న కూడా ట్రంప్ నకు వ్యతిరే కంగా భారీ ఎత్తున తొలిసారి నిరసనలు జరిగాయి. ఉద్యోగుల తొలగింపు, వలసదారులపై చర్యలు, సుంకాల పెంపు, వీసాల రద్దు తదితర నిర్ణయాలు ట్రంప్ నకు వ్యతిరేకతను తెచ్చిపెడుతున్నాయి. అదే సమయంలో ట్రంప్ పనితీరు పట్ల స్థానిక అమెరికన్లు 45 శాతం మంది సంతోషంగా ఉన్నట్లు పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. 1952 నుంచి 2020 మధ్య అధ్యక్షుల పనితీరు రేటింగ్ పోల్చి చూస్తే 47 శాతంగా నమోదైంది. అదే సమయంలో అమెరికాకు ఆయా సమయాల్లో అధ్యక్ష స్థానాల్లో ఉన్న రేటింగ్ 60 శాతంగా నమోదైంది. క్రమేణా ట్రంప్ రేటింగ్ 47 నుంచి కూడా దిగజారుతున్నది.

# హైకోర్టు పరీక్షల్లో గందరగోళం

**కలంజ్యోతి, హైదరాబాద్ :** తెలంగాణ హైకోర్టు పరీక్షల్లో గందరగోళం నెలకొంది. ఆదివారం పరీక్ష రాసేందుకు వందలాది మంది చేరుకున్నా.. సాంకేతిక సమస్యతో కంప్యూటర్‌లు మొరాయించాయి. దాంతో ఉదయం 11 గంటలకు జరగాల్సిన పరీక్ష గంట ఆలస్యం అయినట్లు తెలిసింది. హైదరాబాద్ అబిడ్స్ కాలేజీలో స్టాన్లీ కాలేజీలో టెక్నికల్ సమస్య కారణంగా గందరగోళ పరిస్థితి నెలకొంది. దాంతో పరీక్ష రాసేందుకు వచ్చిన అభ్యర్థుల్లో గందరగోళ పరిస్థితి నెలకొంది. కాగా రాష్ట్రంలో 1673 కోర్టు ఉద్యోగాలకు సంబంధించి పరీక్షలు జరుగుతున్నాయి. ఎగ్జామినర్, జూనియర్ అసిస్టెంట్ , ఫీల్డ్ అసిస్టెంట్ , రికార్డ్ అసిస్టెంట్ , కాపీయిస్ట్, సబ్‌ఆర్డినేట్ సర్వీస్ ఉద్యోగాలకు ఏప్రిల్ 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకు షిఫ్ట్ ల ప్రకారం పరీక్షలు జరుగుతున్నాయి. కంప్యూటర్ ఆధారిత పరీక్ష, మెరిట్ లిస్ట్, స్కిల్ టెస్ట్, షార్ట్ హ్యాండ్ ఇంగ్లిష్, ధ్రువపత్రాల పరిశీలన తదితరాల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.




# ఆర్టీసీలో ఉద్యోగాల జాతర

## మంత్రి పొన్నం ప్రభాకర్

### త్వరలోనే 3038 కొలవులకు నోటీఫికేషన్

**కలంజ్యోతి, హైదరాబాద్ :** త్వరలోనే ఆర్టీసీలో 3038 ఉద్యోగాల భర్తీ చేయనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. సుదీర్ఘ కాలం తర్వాత సంస్థలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ప్రారంభిస్తుండడంతో ఆయన హర్షం వ్యక్తం చేశారు. 3038 ఉద్యోగాల భర్తీకి ఇప్పటికే ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్న మంత్రి.. త్వరలోనే నోటిఫికేషన్ జారీ చేసి సాధ్యమైనంత త్వరగా ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తుందని చెప్పారు. దీని ద్వారా ఆర్టీసీలో మహిళా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిందని చెప్పారు. ఇప్పటివరకు ఆర్టీసీ లో 165 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని వారు రూ.5500 కోట్లు ఆదా చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే మహాలక్ష్మి కోసం కొత్త బస్సులు కొనుగోలు చేశామని ఇప్పుడు ఉద్యోగాల భర్తీకి ఆర్టీసీ సన్నద్ధం అయిందని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రజా పాలన ప్రభుత్వంలో నిరుద్యోగులకు పెద్దపీట వేస్తూ దాదాపు 60 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. ఇప్పుడు మరోసారి భారీస్థాయిలో ఉద్యోగాల నోటిఫికేషన్లు క్యాలండర్ ప్రకారం విడుదల చేయనుందని మంత్రి తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొని నియామక పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు.

### కేటగిరీల వారీగా ఉద్యోగాల భర్తీ

**డ్రైవర్ -2000**
**శ్రామిక్ -743**
**డిప్యూటీ సూపరిండెంట్ (ట్రాఫిక్) - 84**
**డిప్యూటీ సూపరిండెంట్ (మెకానికల్) - 114**
**డిపో మేనేజర్ /**
**అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ - 25**
**అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ - 18**
**అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) - 23**
**సెక్షన్ ఆఫీసర్ ( సివిల్) -11**
**అకౌంట్ ఆఫీసర్స్ - 06**
**మెడికల్ ఆఫీసర్స్ జనరల్ - 07**
**మెడికల్ ఆఫీసర్స్ స్పెషలిస్ట్ - 07**

# రేవంత్, హైకమాండ్ మధ్య గ్యాప్

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**కలంజ్యోతి, ఖమ్మం :** సీఎం రేవంత్ రెడ్డికి, అధిష్ఠానానికి మధ్య దూరం పెరిగిందని, ఈడీ ఛార్జ్ షీట్ లో సోనియా, రాహుల్ పేర్లను ప్రస్తావిం చడంపై కాంగ్రెస్ నేతలు నిరసనలు వ్యక్తం చేయగా.. రేవంత్ మాత్రం స్పందిలేదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. వారిద్దరి మధ్య గ్యాప్ వచ్చిందనేందుకు ఇదే సరైన ఉదాహరణ అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లాలో పర్యటించిన కవిత ప్రభుత్వం పై విమర్శలు గుప్పించారు. ఖమ్మం జిల్లాలో ఉప ముఖ్యమంత్రి తో పాటు ఇద్దరు మంత్రులు ఉన్నప్పటికీ కూడా వడగండ్ల వాన వల్ల జరిగిన పంట నష్టం పై సమీక్షించలేద న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వరి ధాన్యం తడిసిపోయి, మామిడి పూత రాలిపోయి రైతులు కష్టాల్లో ఉంటే కనీసం సమీక్షించే తీరికలేదా? అని ప్రశ్నించారు. రైతులను పలకరించిన పాపాన పోలేదు... ఇంతటి దౌర్భాగ్యమైన స్థితి ఎప్పుడూ లేదన్నారు. జపాన్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్షాలపై కనీసం రెవెన్యూ అధికారులతో కూడా మాట్లాడలేకపోవడం శోచనీయమన్నారు. తెలంగాణలో పరిపాలన పూర్తిగా పడకేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాల వల్ల పంట నష్టపో యిన ప్రతి ఎకరానికి రూ.20 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మంత్రులు ఒకరి మీద ఒకరు ఆధిపత్యం చెలాయించుకునే ప్రయ త్నం చేయడం తప్ప ప్రజల సమస్యల గురించి పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కమ్యూని స్టు పార్టీ కూడా ప్రభుత్వాన్ని నిలదీయకపోవడం దారుణమన్నారు. రైతు భరోసా సగం మందికి రానేలేదని గుర్తు చేశారు. రైతు రుణమాఫీ సంపూర్ణంగా చేశామని ప్రభుత్వం అబద్ధాలు చెబుతున్న దన్నారు. 60 శాతం మందికి రుణమాఫీ కాలేద న్నారు. రైతు కూలీలకు ఇస్తామన్న ఆత్మీయ భరోసా ఏమైందని ప్రశ్నించారు. ఎక్కడికక్కడ ప్రభుత్వ పెద్దలను, కాంగ్రెస్ నాయకులను నిలదీ యాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు.

# కొండగట్టులో మూతపడిన మరుగుదొడ్లు

## పునరుద్ధరణ కోసం ఏఈ శ్రీకాంత్ రావుకు వినతిపత్రం

### జాతీయ మానవ హక్కుల కమిటీ జగిత్యాల జిల్లా కమిటీ సభ్యులు




**కలంజ్యోతి, మల్యాల :** కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద భక్తులు ఎదుర్కొంటున్న మరుగుదొడ్ల సమస్యపై జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షుడు కాసారపు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆలయ ఈఓ శ్రీకాంత్ రావుకి శనివారం వినతి పత్రం అందజేశారు. 15 సం వత్సరాల క్రితం దేవాలయ ప్రాంగణంలో నిర్మిం చబడిన సులభ్ కాంప్లెక్స్ మరుగుదొడ్లు నిర్వహ ణ లేక మూతపడ్డాయి. దీనివల్ల రోజూ వేలాది భక్తులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు. భక్తుల ఫిర్యాదులపై స్పందించిన శ్రీనివాస్, ఏఈ, ఆలయ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీకాంత్ రావుకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లను ఏఈ ముందుంచారు. మూతపడిన మరుగుదొడ్లను వెంటనే మరమ్మతు చేసి తిరిగి ప్రారంభించాలి, పరిశుభ్రత కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించాలి లేదా బాధ్యత వహించే ఏజెన్సీని నియమించాలి. భక్తుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని మరిన్ని మౌలిక సదుపాయా లను అభివృద్ధి చేయాలని కోరారు. భక్తుల ఆరోగ్యం, భద్రత, గౌరవం కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చేకూట శేఖర్, జగిత్యాల పట్టణ అధ్యక్షులు గుగ్గిళ్ల సత్యనారా యణ, మల్యాల మండల అధ్యక్షుడు సామల లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి ఆడెపు భరత్, కుమార్ పాల్గొన్నారు.

Cinema కలంజ్యోతి
సోమవారం 21.04.2025



# నా పాత్ర సర్‌ప్రైజింగ్‌గా ఉంటుంది

తెలుగు ఇండస్ట్రీలో హాట్ యాంకర్‌గా గుర్తింపు తెచ్చుకున్న వారిలో అనసూయ భరద్వాజ్ ఒకరు. ప్రజెంట్ సినిమాలు, టీవీ షోలతో బిజీ లైఫ్ లీడ్ చేస్తున్న అను బేబీ.. సోషల్ మీడియాలో కూడా తన అందాలతో రచ్చ చేస్తుంది. ట్రెండీ ఫొటో షూట్ లతో రెచ్చిపోతూ నెటిజన్లకు గ్లామర్ ట్రీట్ ఇస్తుంది. ఇదిలా ఉంటే.. తాజాగా ఓ చిట్ చాట్‌లో పాల్గొన్న ఈ యాంకరమ్మ.. తన నెక్ట్స్ సినిమాపై హింట్ ఇచ్చింది. రంగమ్మత్త, దాక్షాయణిగా ట్రెండ్ సెట్ చేసిన మీ నెక్ట్స్ ఫిలిమ్స్ ఏంటీ అని యాంకర్స్ ప్రశ్నించగా.. 'కొన్ని సినిమాలు అయితే సైన్ చేశాను. వాటిలో నేను డిఫరెంట్ లుక్‌లో కనిపిస్తాను. నేను చేసిన సినిమాల్లో అనసూయ అనగానే ఆడియన్స్‌కు నా క్యారెక్టరే గుర్తుకు రావాలని ప్లాన్ చేసుకున్నాను. అలాంటి చిత్రాలే చేస్తున్నాను. ఖచ్చితంగా మీరు ఎంటర్‌టైన్‌తో పాటు సర్‌ప్రైజ్ కూడా అవుతారు' అంటూ చెప్పకొచ్చింది.